## వైభవంగా రామయ్య నిత్య కల్యాణం



రామయ్యకు నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, నవంబర్ 23 : భద్రాచలం దివ్యక్షేత్రంలో గురువారం సీతారాముల నిత్య కల్యాణం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు, నిత్య బలిహరణం జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం జరిపించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



బాబా పూజలో పాల్గొన్న భక్తులు

చర్ల, నవంబర్ 23 : కార్తీకమాసం సందర్భంగా మండలంలోని ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు జరిగాయి. సాయిగిరిపైనున్న షిర్డి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నదానం నిర్వహించారు. వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## బాబా ఆలయంలో అన్నదానం



శ్రీనివాస్ దంపతులను సత్కరిస్తున్న మాగంటి ప్రసాద్‌బాబు

భద్రాచలం, నవంబర్ 23 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న సాయిబాబా ఆలయంలో గురువారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని బాబాకు క్షీరాభిషేకం చేశారు. నూతన వస్త్రాలతో బాబాను అలంకరించి, స్వర్ణాభరణాలను ధరింపజేశారు. ఆలయ మాజీ అధ్యక్షుడు కురిచేటి పాండురంగరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాస్, రజనీ దంపతులు సుమారు 2,700 మందికి అన్నదానం చేశారు. శ్రీనివాస్ దంపతులను ఆలయ ఉపాధ్యక్షుడు మాగంటి ప్రసాద్‌బాబు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి సతీశ్, కోశాధికారి కుంచాల రమేశ్ పాల్గొన్నారు.

## 30 లీటర్ల సారా స్వాధీనం



పోలీసుల అదుపులో నిందితుడు

దుమ్ముగూడెం, నవంబర్ 23 : పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తితో పాటు 30 లీటర్ల సారా, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్న ఘటన గురువారం చోటుచేసుకున్నది. ఎస్సై గణేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని సింగారం శివారులో ఎస్సై గణేశ్ తన సిబ్బందితో వాహన తనిఖీ చేస్తుండగా ఎటపాకకు చెందిన భూక్యా సురేశ్ 30లీటర్ల సారాతో పట్టుపడ్డాడు. సారా, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించగా ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తనిఖీల్లో ఏఎస్సై సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ మాయమాటల్ని నమ్మొద్దు

### డాక్టర్ తెల్లం వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలి

### బీఆర్ఎస్ శ్రేణుల ముమ్మర ప్రచారం

భద్రాచలం, నవంబర్ 23 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఇంకా ఐదురోజులు మాత్రమే గడువు ఉండడంతో బీఆర్ఎస్ నాయకులు భద్రాచలం పట్టణంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 41 పోలింగ్ బూతుల్లో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకే ఓటేయ్యాలని, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. వ్యాపార స్థలాలు, హోటళ్లు, ఆసుపత్రులకు నాయకులు, కార్యకర్తలు వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

#### 'బీఆర్ఎస్‌తోనే సమన్యాయం'

భద్రాచలం పట్టణంలోని 142, 143 బూత్ ఇన్‌చార్జిలు తాళ్ల రవికుమార్, మామిడి పుల్లారావు ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ భవనం, పాత ఎల్ఐసీ కార్యాలయం రోడ్డులో ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్రాంత ప్రిన్సిపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తిప్పన సిద్ధులు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ మాయమాటల్ని నమ్మొద్దు అని కోరారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలిచి హామీలను ఏ మేరకు అమలు చేసిందో ప్రజలందరికీ తెలుసన్నారు. మూడుగంటల కరెంట్‌లో ఒకేసారి 10హెచ్‌పీ మోటర్లు తిరిగితే ట్రాన్స్‌ఫార్మర్ల పరిస్థితి ఏంటనీ ప్రశ్నించారు. అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్న బీఆర్ఎస్‌కే ఓటేయ్యాలని కోరారు.

#### 'సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి'

142 బూత్ ఇన్‌చార్జి చాట్ల రవికుమార్ పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లకు ఈవీఎంలో ఎలా ఓటు వేయాలో అవగాహన కల్పిస్తున్నారు. 4వ గుర్తు అయినా కారు గుర్తుకే ఓటేసి, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావును గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే భద్రాచలం అభివృద్ధి ముడిపడి ఉందని, ఒక్కసారి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రావుకు అవకాశం ఇవ్వాలని కోరారు.

#### బీఆర్ఎస్‌లోకి చేరికలు

పర్ణశాల, నవంబర్ 23 : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో ప్రధాన పార్టీల ప్రచారం జోరుగా సాగుతున్నది. ప్రచారంలో కారు జోరు స్పీడ్‌గా ఉంది. గ్రామాల్లో బీఆర్ఎస్ జోరుగా ప్రచారం చేస్తూ మరో పక్క ఇతర పార్టీల నుంచి వచ్చే ముఖ్య నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. పార్టీ శ్రేణులు అంకితభావం, భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని పట్టుదలతో ఎంతో కృషి చేస్తున్నారు. పార్టీ శ్రేణులను తెల్లం వెంకట్రావు సమన్వయపరుస్తూ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు బూత్ కమిటీలను సమావేశాలను ఏర్పాటు చేస్తూ సన్నద్ధం చేస్తున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మి, సాగి శ్రీనివాసరాజు, అన్నెం సత్యనారాయణమూర్తి, కనితి రాముడు, కొత్తూరు సీతారామారావు, ఎండీ జానీపాషా, మట్ట వెంకటేశ్వరరావు, సోడే జ్యోతి, కారం జయ, గోసంగి కిరణ్, దాక్షాయని, రంజిత్‌కుమార్, కామేశ్, మున్నా పాల్గొన్నారు.



భద్రాచలంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న చాట్ల రవికుమార్



వాజేడు : కొప్పుసూరులో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



సీపీఎం నేతను పార్టీలోకి ఆహ్వానిస్తున్న తెల్లం వెంకట్రావు



వెంకటాపురం : గ్రామస్తులతో మాట్లాడుతున్న నాయకులు

#### కొప్పుసూరులో ప్రచారం

వాజేడు, నవంబర్ 23 : మండలంలోని మొరుమురు పంచాయతీ పరిధిలోని కొప్పుసూరు గ్రామంలో గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి సర్పంచ్ పూసం నరేశ్‌కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుపై ఓటు వేసి భద్రాచలం అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ నాయకులు పాయం శంకర్‌దాయల్, బత్తుల శ్రీనివాస్, గౌరరాపు కోటేశ్వరరావు, కుర్సం రాంబాబు, గారపు అనిల్, సారయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

#### కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

**గూడవర్తి నర్సింహమూర్తి**

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 23 : ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని వాజేడు, వెంకటాపురం ఎన్నికల కో కన్వీనర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గూడవర్తి నర్సింహమూర్తి అన్నారు. వెంకటాపురం మండలంలోని నాయకుల గుడెం, యోగతానగర్‌లో బుధవారం రాత్రి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడవర్తి నర్సింహమూర్తి, చిడెం రవికుమార్, వేల్పూరి లక్ష్మీనారాయణ నేతృత్వంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం చేయడంతోపాటు గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళలో తిరుగుతూ భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు ముడుంబా శ్రీను, పిల్లారశెట్టి మురళి, వినోద్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం..

### తెలంగాణ తొలిదశ ఉద్యమనేత తిప్పన సిద్ధులు

చర్ల, నవంబర్ 23 : కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ తొలిదశ ఉద్యమనేత తిప్పన సిద్ధులు అన్నారు. భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపు కోరుతూ గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గణేశ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించేందుకు సిద్ధపడిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. 1962లో తొలిదశలో సాగిన తెలంగాణ ఉద్యమంలో తాను పాల్గొని జైలుకు వెళ్లానని తెలిపారు. నాటి కలలు నేడు కేసీఆర్ నెరవేర్చుతున్నారని, తెలంగాణ సాధించిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ముఖ్యమంత్రి కావాలంటే కారు గుర్తుపై ఓటేసి తెల్లం వెంకట్రావును గెలిపించాలని కోరారు. సమావేశంలో సోయం రాజారావు, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, ఉద్యమకారుడు నరేశ్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిద్ధులు